క్లుప్తంగా

విశ్వేశ్వరరెడ్డి రెండో సెట్ దాఖలు



రెండో సెట్ నామినేషన్ పత్రాలను అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: ఉరవకొండ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి నామినేషన్ల ప్రక్రియలో భాగంగా బుధవారం రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు సీపీ వీరన్న, అడ్వొకేట్‌లతో కలిసి నామినేషన్ సెట్‌తో పాటు పార్టీ బీఫాం పత్రాన్ని రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్‌కు అందించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ తన నామినేషన్ పత్రాలను ఆర్‌ఓకు అందించారు.

సంక్షేమ పాలనకు పట్టంకట్టండి

రాయదుర్గంటౌన్: అభివృద్ధి, సంక్షేమానికి మరో మారు పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ ఓటర్లను కోరారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని రెండో వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన భర్త మెట్టు గోవిందరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో మెరిసిన అనూష



అనూషకు స్వీటు తినిపిస్తున్న తల్లి

ఉరవకొండ: తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మొదటి, రెండో సంవత్స ఫలితాల్లో ఉరవకొండ పట్టణానికి చెందిన విద్యార్థిని అనూషకు రాష్ట్ర వ్యాప్తంగా రెండో ర్యాంకు సాధించింది. స్థానిక ఇంద్రానగర్‌లో నివాసం ఉంటున్న ఫర్టిలైజర్ వ్యాపారి ఎర్రిస్వామి, మాలతీ దంపతుల కుమార్తె వి.అనూష హైదరాబాద్‌లోని నారాయణ పాటి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసింది. బుధవారం వెలుబడిన ఫలితాల్లో మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. విద్యార్థిని తాత విశ్రాంత ఏఎస్ఐ శ్రీరాములు, తల్లిదండ్రులు అనూషకు స్వీటు తినిపించి, ఆనందం పంచుకున్నారు. ఐఐటీలో సీటు సాధించడమే తన లక్ష్యమని అనూష తెలిపింది.

వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించండి



వజ్రకరూరులో ప్రచారం చేస్తున్న విశ్వేశ్వర రెడ్డి సతీమణి భువనేశ్వరి, తదితరులు

వజ్రకరూరు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి శంకర్‌నారాయణను అఖండ మెజార్టీతో గెలిపించాలని విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి ఓటర్లను కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా గ్రామానికి చేరుకున్న భువనేశ్వరికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఘన స్వాగతం పలికారు. నగరేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి , ఎంపీపీ రమావత్‌దేవి, మాజీ ఎంపీపీ శైలజారెడ్డి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచులు మోనాలిసా, కమలమ్మ, సురేంద్ర, ఎంపీటీసీ ఫిరోజ్‌బాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుదీర్‌రెడ్డి, యువజన విభాగం కార్యదర్శి శశాంక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు రామానాయుడు , మండల కార్యదర్శి నల్లబోతులరాజు, బీసీ సెల్‌కార్యదర్శి నెట్టికల్లు, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వ ర రెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఖాజాపీరా, నాయకులు పార్వతి, రఘుపతి, రమేష్ ,సునిల్, రామాంజనేయులు, నాగార్జున, సామానాయక్, భరత్‌రెడ్డి, హబీబ్, సుధాకర్,బెస్త ఆది, ప్రభుదాస్ పాల్గొన్నారు.

నేడు కరకముక్కల్లో ప్రచారం

విడపనకల్లు: మండలంలోని కరకముక్కలలో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు ఎంపీపీ కరణం పుష్పావతి, వైస్ ఎంపీపీలు రాకెట్ల పుష్పావతి, మోదుపల్లి సునీతరాణి, జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ బసన్న తెలిపారు.

సౌకర్యాలు పక్కాగా ఉండాలి

కూడేరు: అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు, సిబ్బందికి సౌకర్యాలు ఉండాలని ఎన్నికల ప్రవర్తనా నియమావళి అధికారి (ఎంసీసీ) ముస్తఫా కమల్ బాషా సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన మండలంలోని చోళసముద్రం, కడదరకుంట, కరుట్లపల్లి, పి.నారాయణపురం, ఎంఎం హళ్లి, జయపురం గ్రామాల్లో పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఓ విజయ కుమార్, పీఆర్ ఏఈ శ్రీనివాసులు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగభూషణం, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గం..జన తరంగం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



వాల్మీకి విగ్రహానికి వేసేందుకు సిద్ధంగా ఉంచిన గజమాల

- ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య నామినేషన్‌కు తరలివచ్చిన అశేష జనం
- పార్టీ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు జనజాతర
- కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిన ప్రధానదారులు
- రెండు సార్లు బటన్ నొక్కి వైఎస్సార్‌సీపీని గెలిపించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేత ఉమా పిలుపు

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య నామినేషన్‌కు జనం తరంగంలా తరలివచ్చారు. ఉదయం 10 గంటలకు పార్టీ అభ్యర్థి తలారి రంగయ్య, భార్య ఉష, కుటుంబ సభ్యులతో కలిసి సర్వమత ప్రార్థనలు చేశారు. మత పెద్దల ఆశీర్వచనాల అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి ఎర్రనేల వీధిలోని జమ్మిచెట్టు వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. ప్రదక్షిణల అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు. అక్కడి నుంచి భారీ ర్యాలీతో వెళ్లి వాల్మీకి మహర్షి విగ్రహానికి గజమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ప్రచార వాహనంపై ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, పార్టీ పరిశీలకులు ప్రసాద్‌రెడ్డి, పార్టీ నేతలు బోయ తిప్పేస్వామి, మాదినేని ఉమామహేశ్వర నాయుడు, ఎల్ఎం మోహన్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. నియోజకవర్గం నుంచి వచ్చిన భారీ జన సందోహం మధ్య నామినేషన్‌కు బయల్దేరారు. గాంధీ చౌక్, టీసర్కిల్ మీదుగా ర్యాలీ సాగింది. టీ సర్కిల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకుడు గోళ్ల సూరి ఆధ్వర్యంలో భారీ గజమాల వేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అక్కడి నుంచి నేరుగా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ పరిశీలకుడు ప్రసాద్ రెడ్డి, నేత ఉమామహేశ్వరనాయుడు, బోయ తిప్పేస్వామి, కోనాపురం గంగాధర్, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మతో కలిసి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ రాణి సుస్మితకు అందజేశారు.

పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం..

రంగయ్య మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో పేదలు, పెత్తందార్లకు యుద్ధం జరుగుతోంది.. టీడీపీ అభ్యర్థి డబ్బు కట్టలతో వస్తున్నాడు.. పేదల కోసం సీఎం జగనన్న 130 సార్లు బటన్ నొక్కాడు..ఏకంగా రూ.4,125 కోట్లు 96 శాతం కుటుంబాలకు అందించాం.. ఇంత మంచి చేసిన వైఎస్సార్‌సీపీ కోసం రెండు సార్లు బటన్ నొక్కండి..కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా శంకరనారాయణ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని రంగయ్య అభ్యర్థించారు. పీడీ రంగయ్యగా పేరున్న నేను.. ప్రజాసేవ చేయడానికి వచ్చా.. నా చరిత్ర ప్రతి ఒక్కరికీ తెలుసు..జగనన్న పంపిస్తే 2019లో ఎంపీగా ఎంపికయ్యా.. 25 వేల మెజార్టీతో గెలిపించారు.. ప్రస్తుత ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా..కాంట్రాక్టర్ అయిన టీడీపీ అభ్యర్థి డబ్బు సంచులతో ప్రజల్లోకి వస్తున్నాడు.. పేద కుటుంబం నుంచి వచ్చిన వాడిని కనుకనే ప్రజల సమస్యలు తెలుసు.. ఫ్యానుగుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే నేరుగా నన్ను కలవొచ్చు.. స్వేచ్ఛగా మాట్లాడొచ్చు.. అని అభ్యర్థించారు.

114 చెరువులకు నీరిచ్చేది మనమే..

నియోజకవర్గంలో 114 చెరువులకు నీరు ఇచ్చేది మనమే.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేది మనమే.. 20 ఏళ్ల ప్రభుత్వ ఉద్యోగిగా ఎలాంటి మచ్చ లేని నాయకుడు తలారి రంగయ్య.. మనం ఎమ్మెల్యేగా గెలిపించుకుని ఆశీర్వదించాలి.. కళ్యాణదుర్గం అభివృద్ధి కోసం రంగయ్య అన్న, నేను జోడెద్దులుగా పనిచేస్తాం అని వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. టీడీపీ హయాంలో కాంట్రాక్టర్‌గా పనిచేసి 114 చెరువులకు నీరు ఇస్తామని చెప్పి, చేతులెత్తేసిన వ్యక్తి .. ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాడు.. ఏరోజూ టీడీపీ జెండా పట్టని వ్యక్తి అభివృద్ధి చేస్తానని ప్రజలను మోసం చేయడానికి వచ్చాడు అన్నారు. ఊరి బయట డేరా వేసుకుని ఉన్నాడు.. మనమంతా ఫ్యాను గుర్తుకు ఓటు వేసి డేరాను తొలగించాలి.. ఇటీవల ప్రచార రథంపై టీడీపీ గుండాలు, బెంగుళూరు నుంచి వచ్చిన బౌన్సర్లు మన కార్యకర్తలపై దాడి చేశారు.. ఇలాంటి వారికి మనం ఓటు వేయాలా..? కళ్యాణదుర్గం ప్రజలకు ఆత్మగౌరవం లేదా...? మనం మరోసారి వైఎస్ జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఉమా అన్నారు.

సజావుగా ఎన్నికల నామినేషన్

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బుధవారం ఆర్‌డీఓ కార్యాలయంలో ఏడుగురు ఎమ్మెల్యే స్థానాలకు నామినేషన్లు వేశారు. వైఎస్సార్‌సీపీ తరఫున తలారి రంగయ్య నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా రమణ, కురుబ ముక్కన్న, బలిజ లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ తరఫున రాంభూపాల్‌రెడ్డి, జే భీమారావుభారత్ పార్టీ తరఫున హరిజన వెంకటేశులు, టీడీపీ తరఫునఅమిలినేని సురేంద్రబాబు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్‌డీఓ, ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ రాణీ సుస్మిత తెలిపారు.

అట్టహాసంగా రంగయ్య నామినేషన్

- ఊరువాడా వైఎస్సార్‌సీపీ జెండాలమయం
- కనీవినీ ఎరుగని రీతిలో తరలివచ్చిన కార్యకర్తలు

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య నామినేషన్ బుధవారం అట్టహాసంగా జరిగింది. ఉదయం పార్టీ కార్యాలయం (సరోజా కాంపౌండ్) నుంచి మొదలైన నామినేషన్ ర్యాలీ ఆర్డీఓ కార్యాలయం చేరే వరకూ భారీగా జనం కదిలారు. నియోజకవర్గం నుంచి కళ్యాణదుర్గం మున్సిపాలిటీ, కళ్యాణదుర్గం రూరల్ మండలం, కంబదూరు, శెట్టూరు, కుందుర్పి, బ్రహ్మసముద్రం మండలాల నుంచి వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ఉరుముల కళాకారులు, గొరవయ్యలు, చెక్క భజన, కోలాటం, పోతురాజులు, డప్పులు, లంబాడీ డ్యాన్స్, భజంత్రీలు, కాసియే డ్రమ్స్, కేరళ డ్రమ్స్, కళ్యాణదుర్గం భజంత్రీలతో ఉత్సాహంగా ర్యాలీ సాగింది. కళ్యాణదుర్గంలో ఊరు వాడా వైఎస్సార్‌సీపీ జెండాలు చేతబట్టి కార్యకర్తలు, అభిమానులు 40 వేలకు పైగా తరలి వచ్చారు.

జై జగన్ ..కావాలి జగన్.. నినాదాలు

జై జగన్...కావాలి జగన్...రావాలి జగన్ అంటూ చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వాల్మీకి సర్కిల్ నుంచి గాంధీ చౌక్, టీ సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్ వరకు ప్రధాన వీధులు కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిశాయి. నామినేషన్‌కు తరలివచ్చిన జనాన్ని చూసి మరోసారి కళ్యాణదుర్గంలో ఫ్యాన్ ప్రభంజనం వస్తుందంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల రాష్ట్ర వివిధ డైరెక్టర్లు బాబురెడ్డి, పాలాక్షి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, జెడ్పీటీసీలు బొమ్మన్న, గుద్దెళ్ల నాగరాజు, రాధాస్వామి, మంజునాథ్, ప్రభావతి, ఎంపీపీలు మారుతమ్మ, కమలమ్మ, తిమ్మరాజమ్మ, లక్ష్మీదేవి, చంద్రశేఖర్ రెడ్డి, వివిధ మండలాల కన్వీనర్లు గోపారం శ్రీనివాసులు, సర్వోత్తమ, బసవరాజు, శివన్న యాదవ్, బాలరాజు, సత్యనారాయణ శాస్త్రి, సచివాలయ కన్వీనర్లు అర్చన, ఆంజనేయులు, సాకే గంగాధర, రాము, అధికార ప్రతినిధులు తలారి వెంకటేశులు, వన్నూరుస్వామి, వివిధ మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న రంగయ్య, ఉమా, పక్కన బోయ తిప్పేస్వామి, ఎల్ఎం మోహన్‌రెడ్డి



ర్యాలీలో సీఎం వైఎస్ జగన్ చిత్రపటంతో ఓ అభిమాని



నామినేషన్ పత్రాలను వేద పండితుడి నుంచి అందుకుంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య దంపతులు



నామినేషన్‌కు ముందు గోమాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య దంపతులు



వైఎస్సార్‌సీపీ జెండాతో ఓ అభిమాని



బైక్‌పై నిలబడి ప్రదర్శన చేస్తున్న అభిమాని

అభిమానం..వినూత్నం

శెట్టూరు: మండలంలోని మాలేపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త హనుమంతరాయుడు బైక్‌పై నిలబడి, వినూత్నంగా డ్రైవ్ చేస్తూ కళ్యాణదుర్గం చేరుకున్నాడు. సుమారు పది కిలో మీటర్ల దూరం ఆటంకం లేకుండా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రంగయ్య నామినేషన్ కార్యక్రమానికి చేరుకున్నాడు. ఈ వీడియా సోషల్ మీడియాలోనూ వైరల్‌గా మారింది.

కేశవ్..బెళుగుప్ప అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?





నర్సాపురంలో రోడ్‌షోలో అభివాదం చేస్తున్న ప్రణయ్‌రెడ్డి, పార్టీలోకి చేరుతున్న నాయకులు

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే బెళుగుప్ప మండలం అన్ని విధాలుగా అభివృద్ధి జరిగింది.. ఎమ్మెల్యేగా గెలిచినా మండలాన్ని ఎవరి హయాంలో అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమా అని యువతనేత ప్రణయ్‌రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం మండలంలోని నర్సాపురం, యలగలవంక, గుండ్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో పార్టీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్‌రెడ్డికి స్వాగతం పలికారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక: నర్సాపురంలో యువనేత ప్రణయ్‌రెడ్డి సమక్షంలో తగ్గుపర్తి టీడీపీ నాయకులు విజయ్, ఎర్రిస్వామి, సతీష్, శ్రీకాంత్, శ్రీనివాసులు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో నర్సాపురం నాయకులు నాగవేణి, ఎంపీటీసీ సురేష్, వైస్ ఎంపీపీ రేఖమ్మ, సిద్దిరాము, ఓబుళపతి, తిమ్మారెడ్డి, అనిల్, చిరంజీవి, మల్లన్న, చిట్టెప్ప, తమ్మన్న, గట్టప్ప, బుర్రప్ప, యలగలవంక గ్రామ నాయకులు తిమ్మారెడ్డి, లేపాక్షి, చౌదరి, తిప్పారెడ్డి, బీఎల్ రాము, సింగల్‌విండో అధ్యక్షులు సంతోష్, షఫీ, మారుతి, గుండపల్లి గ్రామ నాయకులు వెంకట్ రెడ్డి, మోగేష్‌రెడ్డి, గజేంద్రరెడ్డి, మహేష్, అంజన్‌రెడ్డి, నాగభూషణం, గిర్రప్ప, చంద్ర పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

రాయదుర్గం: పట్టణానికి చెందిన టీడీపీ నాయకుడు తైయుబ్‌సేట్ బ్రదర్స్ బుధవారం రాత్రి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మెట్టు మాట్లాడుతూ మైనార్టీలంతా వైఎస్సార్‌సీపీ వెంటే నడుస్తారన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ దివంగత నేత వైఎస్సార్ ఇస్తే, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, బండి అజయ్, నాయకులు శ్రీనివాసగుప్తా, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.



మెట్టు సమక్షంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

పది నామినేషన్లు దాఖలు

రాయదుర్గం: ఎన్నికల సంగ్రామంలో కీలక ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ నేటితో ముగుస్తోంది. గురువారం ఆఖరి రోజు కావడంతో బుధవారం రాయదుర్గంలో ఏకంగా పది నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ వివరాలను ఎన్నికల రిటర్నింగ్ (ఆర్వో) అధికారి కరుణకుమారి వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తరఫున ఆ పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి, శ్రీలక్ష్మి, రామకృష్ణారెడ్డి, జయంతి విష్ణుతేజ, నాగప్ప, రాఘవేంద్ర సమర్పించారు. అభ్యర్థి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, వైస్ చైర్మన్ వలీబాష, అడ్వొకేట్ వెంకటరెడ్డి, రాజ్‌కుమార్‌తో కలసి నామపత్రాలు సమర్పించారు. స్వతంత్ర అభ్యర్థులు కురుబ శ్రీనివాసులు, హరిజన రంగనాథ్, బళ్లారి గోవిందు, గోవిందు, పీ గోవిందరాజులు, టీడీపీ అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు, సతీమణి కాలవ విజయలక్ష్మి నామినేషన్ పత్రాలు అందించినట్లు ఆర్వో తెలిపారు.

నేడు మెట్టు గోవిందరెడ్డి నామినేషన్..

రాయదుర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా గురువారం మెట్టు గోవిందరెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు. ఉదయం 9 గంటలకు శాంతినగర్‌లో ర్యాలీ ప్రారంభమై మధ్యాహ్నం 2:30 గంటల్లోపు స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకునేలా కార్యాచరణ చేపట్టారు. ఈ ఏర్పాట్లను అభ్యర్థితో సహా తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, పార్టీలోని ముఖ్య నాయకులంతా పర్యవేక్షించారు. రాయదుర్గం అంటేనే వైఎస్సార్‌సీపీకి కంచుకోట లాంటిది.ఈ నేపథ్యంలో భారీగా తరలివచ్చే జనానికి ఏ లోటూ రాకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు. అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్నీ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు పలకాలని కోరారు.



మెట్టు విశ్వనాథ్‌రెడ్డి నామపత్రాలు సమర్పిస్తున్న దృశ్యం

ప్రజల కళ్లలో ఆనందమే లక్ష్యం



ఆర్.కొట్టాలలో విశ్వేశ్వరరెడ్డికి స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హంచనహాళ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న విశ్వేశ్వరరెడ్డి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: ప్రజల కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని హంచనహాల్, ఆర్.కొట్టాల,డొనేకల్లు గ్రామాల్లో ఇంటింటికీ విశ్వన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగా హంచనహాళ్‌లో విశ్వేశ్వర రెడ్డికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వైస్ ఎంపీపీ రాకెట్ల పుష్పావతి, సర్పంచు బోయ పార్వతి, నాయకులు భీంరావు, కేశన్న, మస్తాన్, వన్నూరప్ప, వన్నూరుస్వామి స్వాగతం పలికారు. అనంతరం బహిరంగ సభలో విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు.

టీడీపీ హయాంలో ఏం అభివృద్ధి చేశావ్..

కేశవ్.. టీడీపీ హయాంలో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశావో చూపాలని ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించారు. పిట్టలదొరలా ప్రజలను మోసం చేసేందుకు ఉపన్యాసాలు చేయడం తప్పా.. ప్రజలకేం చేశావో చూపాలన్నారు. నీ పార్టీ నాయకులు, జన్మభూమి కమిటీలకు ఎంతో దోచిపెట్టావో ప్రజలందరికీ బాగా తెలుసునన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఐదేళ్లలో నియోజకవర్గం అభివృద్ధి చేశామన్నారు. రోజూ ప్రజా సమస్యలు తెలుసుకొని, ఎప్పటికప్పుడు పరిష్కరించామన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తీర్చామని, రోడ్లు వేశామన్నారు. కేశవ్ సొంత ఊరిలోనూ సంక్షేమ పథకాలు అందించామన్నారు.ఉరవకొండ ప్రజలకు ఒకే ఇంటి పట్టాపై ఇరువై నుంచి ముప్పై సర్వే నెంబర్లు వేసి మోసం చేయడం మాకు చేతకాదన్నారు. అర్హత ఉంటే చాలు.. ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టా ఇచ్చామన్నారు. ప్రజాసేవ చేయాలనే తపన ఉండాలేగానీ అధికారంలో లేకపోయినా అభివృద్ధి చేసి చూపాచ్చన్నారు. తాను ప్రతిపక్ష హోదాలో అప్పటి సీఎం చంద్రబాబు దృష్టికి నియోజకవర్గ సమస్యలు ఎన్నో తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. ఉరవకొండ ప్రజలు కేశవ్ పిట్టకథలు, కట్టుకథలు చెప్తే వినేందుకు సిద్ధంగా లేరని, త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. కార్య క్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, సర్పంచు జయసింహ, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న,నాయకుల జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, కరణం భీంరెడ్డి, ఉమాశంకర్, కురుబ రమేష్, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, సురేష్ యాదవ్, హంపయ్య, మాజీ ఎంపీటీసీ ప్రసాదు, కేశన్న, మస్తాన్, భీంరావ్, మనో విశ్వాస్‌రెడ్డి, ప్రసాదురెడ్డి, సర్పంచు రామాంజిన రెడ్డి, హేమంత్, ఎంపీటీసీ తిమ్మారాజు, హనుమంతు యాదవ్, ఉచ్చారెడ్డి, ధనుంజయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఇంటింటికీ మన విశ్వన్న'

కూడేరు: మండలంలోని జల్లిపల్లి, ఉదిరిపికొండ, శివరాంపేట గ్రామాల్లో ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ నారాయణ రెడ్డి బుధవారం తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ హాజరవుతున్నట్లు తెలి పారు. మధ్యాహ్నం 3 గంటలకు జల్లిపల్లి, ఆ తర్వాత మిగిలిన గ్రామాల్లో కార్యక్రమం ఉంటుందన్నారు.

వైభవంగా సంగమేశ్వర స్వామి రథోత్సవం



అశేషజనవాహిని మధ్య సాగుతున్న రథోత్సవం



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

బొమ్మనహాళ్: మండలంలోని శింగానహళ్లిలో బుధవారం సాయంత్రం సంగమేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. రథోత్సవానికి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. ఉదయం సంగమేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు ధరింపజేసి, అభిషేకాలు నిర్వహించారు. సంగమేశ్వర స్వామి 30 అడుగుల సంగమేశ్వరస్వామి రథోత్సవంపై ఆసీనులు చేసి, ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవంపై అరటి పండ్లు విసిరి, మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సంగమేశ్వర స్వామి కొంత దూరం రథాన్ని లాగి, రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు వెంకటాక్షిపతిరెడ్డి, ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, సింగేపల్లి శివ సాయిబాబ, ఆంజనేయులు, దేవన్న, తిప్పేస్వామి, కర్రిబసప్ప, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూ.లక్ష ఆర్థిక సాయం

కూడేరు: మండలంలోని అంతరగంగకు చెందిన మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మహేష్‌తో పాటు 6 నుంచి 10వ తరగతి చదివిన మిత్రులు అతని కుటుంబానికి ఆర్థికసాయం అందించేందుకు ముందుకొచ్చారు. బుధవారం మహేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మిత్రుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహేష్ భార్య తేజశ్వినికి రూ.1.05 లక్ష నగదు అందించారు.

నిర్భయంగా ఓటేయండి

గుమ్మఘట్ట: మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ నిర్భయంగా ఓటు వేయాలని డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని కలుగోడు, భూపసముద్రం, బేలోడు గ్రామాల్లో ఓటర్లకు అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు, హింసాత్మక ఘటనలకు తావులేకుండా ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

బెళుగుప్ప: మండల కేంద్రంలో ఓటు వినియోగంపై స్వీప్ ఆధ్వర్యంలో అధికారులు ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు ర్యాలీ చేశారు. ఎంపీడీఓ సుబ్బరాజు, ఎంఈఓ మల్లారెడ్డి, ఈఓఆర్‌డీ మాధవరెడ్డి, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, విడపనకల్లు ఏపీఎం రామ్‌మోహన్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు డీఆర్‌డీఏ సిబ్బంది, వైకేపీ సీసీలు పాల్గొన్నారు.